ఎబ్బె! .... ఏం ఆడాళ్ళు!!



## శివరాం

# రూలు - హోంరూలు

శ్రీమతికి అర్థశాస్త్రంతో ఎంత పరిచయముందో మొదట తెలియదు. కాని పెళ్ళి అయిన వెంటనే ఆవిడ వెలిబుచ్చిన అభిప్రాయం మాత్రం నాకు వెంటనే నచ్చింది. అలా నచ్చటానికి చెప్పిన వ్యక్తి, పద్ధతి సమయము కారణం కావచ్చు.

రచనా పద్ధతుల్లో కూడా కాంతా సమ్మతం ఉత్తమపద్ధతి" అంటారు. అంటే భార్య చెప్పినట్టు చెప్పటం. ఉదాహరణకు మహోన్నతుడైన రాముడు తనని గురించి శ్రీరాముడు సుగ్రీవుడికి వివరించాలనుకున్నాడు. అందుకు సీతాదేవినే ఎన్నుకున్నాడు "నను బ్రోవమని చెప్పవే సీతమ్మతల్లి" అంటూ అడిగాడు. ఆ చెప్పటం కూడా 'ఏకాంతాన జేరుక చెక్కిలి నొక్కుచు...... సొక్కివుండే వేళ' "చెప్పవమ్మా" అన్నాడు. ఇప్పుడు మనవాళ్ళు కూడా పెద్దపెద్ద ఉద్యోగాల్లో యింకా పెద్ద ఆఫీసర్లతో, పనులు కావల్సినప్పుడు యిళ్ళదగ్గరికి పోయి యిల్లాళ్ళని కలుసుకోవటం వింటున్నాం... అంటే 'కాంతా సమ్మతం' చాలా గ్యారంటీ పద్ధతి.

నా మీదకూడా ఆ గ్యారంటీ పద్ధతి ఆ సమయం పనిచేసి నా కంటె కూడా ఆర్థిక విషయాలు ఆమె మీద వదిలెయ్యటమే ఉత్తమం అనిపించింది.

ఇంతకూ శ్రీమతి చెప్పిందేమిటంటే 'యిల్లు చిన్న దేశం లాంటిది. దేశానికి డబ్బు వనరులు జనం సమకూరిస్తే యింటికి భర్త తేవాలి. భార్య హోంమంత్రి, ముఖ్యమంత్రి ఆర్థికమంత్రి అన్ని పోర్టు పోలియోలూ వుండే ఏకైక మంత్రి. దేనికి ఎప్పుడు ఎంత కావాలి? తేవాలి? వాడాలి? ఆ బడ్జెట్ వేసేదీ. అమలు జరిపేదీ ఆవిడే ... ఇప్పటి పాలకులు గనుక దేశానికి కావలసిన తిండి, గుడ్డా వసతులు మానేసి విదేశీయాత్రలు, టెలివిజన్‌లూ, వగైరా ఖర్చులు చేస్తున్నారే .. అలా చేస్తే ఆవిడ యిల్లాలూ కాదు అది యిల్లూ కాదు" అని.

"అబ్బ ... శ్రీమతికి అర్థశాస్త్రమేకాదు. రాజకీయాలు కూడా తెలుసే. ఎప్పుడో ఓసారి హఠాత్తుగా మంత్రి అయిపోయినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు. దేశం కూడా బాగుపడ్తుంది' అన్నాను "కాని అప్పుడు నా హోదా మంత్రిణిగారి భర్తగా మిగిలిపోతుందే" అని బాధపడ్డాను.

'ఫర్వాలేదు లెండి. మన పురాణ పురుషులే సీతాపతి ఉమాపతి రమాపతి అంటూ పెళ్ళాల పేర్లతో పిలిపించుకున్నారు. ఇప్పుడు మా ఖర్మ గాలి లక్ష్మీశివరాంలూ, సరోజా సుబ్బయ్యలూ కావల్సి వచ్చిందిగని' అన్నది.

అబ్బో అబ్బో .. శ్రీమతికి పాత సాహిత్య పరిచయం, కొత్త విమర్శనా ప్రావీణ్యం కూడ వుందే" అనుకొని ఎగిరి గంతేసి ఆవిడ ఒడిలో పడిపోయాను.

ఏమైనా-తర్వాత కొన్నాళ్ళకి పేరంటి కాపురం పెట్టటంతో శ్రీమతి అర్థశాస్త్ర ప్రావీణ్యం పనులలోకి వచ్చింది.

పనిమనిషిని పెడతానంటే వద్దని మాన్పించి మిగులు బడ్జెట్ కి అదే ముఖ్యమైన పద్దు అన్నది లేకానికి కప్పించే బయటపాచి వూడవటం.. మిగులు పెట్టటం మినహా లోపల సొమ్ములో సగం వాటా నాకు యివ్వదన్నది. ఆఫీసు వేళకి యిన్ని మెతుకులు తిని బయట పడాలంటే సగమేం కర్మ, శాంతమే నామీద పడింది

నిజానికి శ్రీమతికి డబ్బు విషయంలో చాలా జాగ్రత్త. నాకు అర్థశాస్త్రం, మానసిక శాస్త్రాలకు సంబంధించి ప్రథమ పాఠాలు చాలా చెప్పింది.

కూరగాయలవాళ్ళు ఎంత మంచివి తెచ్చినా మంచివి అనకూడదట. అంటే వాళ్ళు ధర ఎక్కువ చెప్పేస్తారట. వాళ్ళు చెప్పిన ధరకి సగానికే అడగాలట. అప్పుడుగాని బేరంలో అసలు రేటుకు అందుకోలేమట. కనీసం పది తట్టలైనా దింపించి పదికొండో తట్టలోనించి ఓ వంకాయ కొంటుంది.

పాలవాళ్ళ పాలు' - 'నీళ్ళ'ని ఎంత మందిని మార్చిందో చెప్పలేం. అయినా యింతవరకూ మంచిపాలుపోసేవాళ్లు చిక్కనే లేదు ...

ఉదయమంతా ఆవిడికి ఓరాల్లోనూ. నాకు యింటి పనీ పాఠాలు నేర్చుకోవటంతోనూ సరిపోతోంది. అయినా కొత్త సంసారం క్షుర దాంపత్యం గనుక గిచ్చుకుంటూ, మెచ్చుకుంటూ నెట్టుకుపోయే వాళ్ళం.

ఉదయం పనులు ఆఫీసుకు పోయే 10 గంటలకే పూర్తయ్యేవి మళ్ళీ నేను 5 గంటలకు వచ్చాక సాయంత్రం పనులు మొదలయ్యేవి. ఈ మధ్య కాలంలో పాపం ఆవిడకి ఏం తోస్తుంది? తనుగు బడ్జెట్టే అయినా రేడియో కొనాలని కొన్నది. అప్పటికీ ప్రొసెటోక తెలుగులో వచ్చే వారపత్రికలన్నీ తెప్పిస్తున్నది. అదీ మంచిదే. అమ్మలక్కలతో అనవసరపు కబుర్లూ, తగువులూ కంటే యిదే నయం...

పత్రికలన్నీ వారం వారం నడిపేచేసే "వంటవార్పు'లూ దిండు గలీబుల డిజైన్లూ అల్లికలూ, కుట్టుపన్లూ పెయింటింగులూ అలంకరణ క్రీములు తలనూనెలూ మరకలు పోగొట్టే మందు. చివరకు పళ్ళపొడి చెయ్యటం దగ్గర్నుంచీ అనేకానేకం పుస్తకాలు వివరించుకోటానికి 'ఒడార్లోకొనటం దండగ. యింట్లో చేసుకుంటే ఎంతో డబ్బు మిగుల్తుంది. మీరుకూడా సాయం చేస్తానంటే ఎక్కువెక్కువగా చేసి, యిరుగూ పొరుగుకు అమ్మి డబ్బు కూడా సంపాదించవచ్చు" అన్నది

కాని నాకు తీరికెక్కడ? ఆఫీసుని ఆఫీసులో తెమలక యింటికి కూడా ఫైళ్ళు మోసుకొచ్చి చదవటం ప్రారంభం. పదింటిదాకా పని. అందుచేత అమ్మకాల ప్లాను అడిలోనే విరమించుకోవాల్సి వచ్చింది. ఇక యింటికి సరిపడా చేసుకోటానికి కత్తెరలూ, దారం, పూలూ - బంతులూ, వగైరా వగైరా సామాన్లు ఒక్కొక్కటే కొనే ప్లానులో ఉంది - అందులో పెద్ద బడ్జెట్ ఏటమ్..

ఇంతలో - సమితి వాళ్ళ పుణ్యమా అంటూ 'ఒక మహిళాసమాజం స్థాపిస్తే ... కుట్టుపని వారతాల పెట్టటం మిషను యివ్వటం జరిపించే స్కీము ఒకటి అమలులోకి వచ్చింది. మాపై ఉద్యోగిగారి భార్య ఆ భారం బుజాన వేసుకోడంతో క్రింది ఉద్యోగులంతా తమ భార్యలను ఆ సంఘంలో చేర్పించటం జరిగింది. ఉద్యోగులంతా చందాలు వేసుకోవాలన్నారు. ఆమె మా శ్రీమతి మాత్రం లేనితనం' ఎలా ... ఘనంగానే చందా వేసింది. 'బట్ట నీ సేరుకోటం పాతగుడ్డల మీదనే అయితే మంచిదిగాని, పక్కవాళ్ళు ఏం గుడ్డలు తెస్తారో తెలియకుండా ఎలా?" అని మదనపడి పోతోంది శ్రీమతి... సెక్రటరీగారు గజం 12 రూపాయలు ఖరీదు పెట్టి పాప్లిన్ సిల్కు తెస్తున్నారట. ఆరా తీస్తే అంతా ఆ ప్లాయిలోనే పోతున్నాయి. "ఏమిటమ్మా ఈ ఆడవాళ్ళబాధ సం" అంటూనే యీవిడకూడా రూ. 15 ఖరీదుచేసే సిల్కు గుడ్డలు ముక్కలు ముక్కలు చేయటం నేర్చుకుంటోంది.

ఎలా అయితేనేం ... ముగ్గురికీ ముప్పైమంది ఆడవాళ్ళు చేరటంతో ఒకళ్ళ గురించి ఒకళ్ళు గుసగుస లాడుకుని చినచినలుగామారి మూడోనెలలో ఆ సంఘం కాస్తా మూతపడింది.

ఏమాట కామాటే ... ఆ రోజున మా ఆవిడ ప్రకటించిన ఆనందం చెప్పటానికి వీల్లేదు.

అయితే-యిక పొద్దుపోవటానికి మళ్ళీ పత్రికలూ, వాటిల్లోనుంచి పాతవన్నీ కత్తిరించి 'స్వయం కృషి కి సన్నద్ధాలు చేస్తోంది

మా అన్నగారి అమ్మాయి 'కుసుమ వస్తున్నా నని వ్రాయటంతో, యింతకాలం మనసులో ఉన్న

ష్టాటలు అవరణలో పెట్టే అవకాశం దొరికింది కాస్తో కూస్తో వంట చేతైన వాళు. నా సలహాలకి అవకాశం దొరికింది. 'వంట-వార్పు' కటింగు లన్నీ ముందు వేసుకుని కాకరగాయ కూర'తో ప్రారంభం చేసింది. కాగితాల్లో ప్రకారం అంతా పకాప్తు చేసి రుచి చూడబోతే కటిక చేదు. మా అన్నగారి అమ్మాయి అన్నదట- 'మా అమ్మ కాకరగాయ కూరలో బెల్లం వేస్తుంది' అని . "బెల్లం ఏమిటి పొమ్మని పంచదార తెచ్చి కలిపింది యీసారి రుచి చూడబోతే తియ్యగా వుంది. మా కుటుంబ గూడా సామాన్యమైనదేం కాదు. చాలా బాగుంది పిన్నీ...యిది కాకరగాయ కూర గాదు. హల్వా: కాకరగాయ హల్వా యిలా చెయ్యాలి అని పత్రికకి వ్రాయి పిన్నీ" అని సలహా యిచ్చింది.

శ్రీమతికి రచనా కుతూహలం యున్నట్లుగా, ఏ ఆనాగున పడివుందో అది సెలవికి అప్పటి కప్పుడే కుసుమని పెంట పెట్టుకుని బజారుకుపోయి చక్కగా, అందంగా వుండే లెటర్‌ప్యాడ్, అను పెన్ను పేరా, అందమైన కవర్లు అన్నీ కొనుక్కొచ్చింది. ఆ రాత్రంతా కూర్చుని కాకరగాయ హల్వా పార్ములా వ్రాసేసింది.

ఆ పార్ములా - వారం పది రోజులదాకా అచ్చులో కనబడకుండా, శ్రీమతిచేత వెతికించుకుని, సంపాదకులు వారంవారం నాలుగు తిట్లు తినిపించి ఆఖరికి ఒకరోజున అచ్చయి వచ్చేసింది. అప్పుడు చూడాలి ఆవిడ ఆనందం...

చాలామందికి మొదటిరాత్రి పెళ్ళాం ముఖం ముఖ్యజ్ఞాపకం అట! నేనుమాత్రం యీ రోజు ముఖమే ముచ్చటగా - ముద్దుగా మదిలో పదిలం చేసుకుంటాను.

ఆ పత్రికలో విషయం నాకు అప్పటికప్పుడే చదివి వినిపించింది. ఆ సంగతే గుర్తులేక ఆ మూడు నాలుగు రోజుల్లో మళ్ళీ నాకే పదిసార్లన్నా చదివి వినిపించి వుంటుంది తనకి మరీ ఆప్తులైన స్నేహితుల లిస్టు తయారుచేసింది. కొనలేనివాళ్ళ అడ్రస్‌లకి పది కాపీలైనా కొని పోస్టుచేసింది. కొనగలవాళ్ళకి ఫలానా తేదీ ఫలానా పత్రికలో నా రచన పడిందని ఉత్తరాలు వ్రాసి పడేసింది ఆ రోజునుంచీ ఆవిడకి ఎక్కడికైనా, ఎక్కడి కెళ్ళా చాలటంలేదు.

పత్రికలో వచ్చిన ప్రతిదీ చేసిచూసింది. కుదిరితే కుదిరిందనీ, లేకపోతే లేదనీ పత్రికకి ఉత్తరాలు వ్రాస్తోంది. చేసిందికాక మరొకటైతే కాకర కాయ హల్వాలాంటి కొత్తఫార్ములాలు వ్రాస్తోంది. ఇంగ్లీషుపత్రికలు కొనుక్కొచ్చి అనువాదాలు చేసి వేస్తోంది.. తన రచనని పొగుడుతూ వ్రాసేవాళ్ళకి కృతజ్ఞతలు. విమర్శించినవాళ్ళకి తిట్లు - తీరటం లేదు... ప్రతిదీ చేసి చూసి, ఆ తర్వాత వ్రాయటం...

ఈ మధ్య ఒకటి రెండు రచయిత్రుల సమావేశాలూ, మహిళా సమాజాల అగ్రసనాధిపత్యాలు ప్రారంభించారు కూడా అయినా యింట్లో వుంటున్నంతవరకూ పర్వాలేదు. ఎదిమందిలోకి పైగా ప్రముఖవ్యక్తిగా. అందులోనూ ఆడవాళ్ళ మధ్యకి పోవటం అంటే సామాన్యంకాదు గదా! చీరెలూ, నగలు ఏ కలరు చీరెకు ఏ అంచు ఏ రంగు నగలు యివన్నీ ఎంచుకుని మరీ బయలు దేరాల్సివస్తోంది. నాను మహిళలకి మారదర్శిగా...

ఇలా యిలా శ్రీమతి అర్థశాస్త్రపరిధిలో మిగులు బడ్జెట్ కాస్తా తరుగు బడ్జెట్టై అప్పుల బడ్జెట్‌గా అవతరించింది.

శ్రీమతి చాలా బాధపడిపోతోంది. తనమూలాన్నే యిదంతా అని తపన పడిపోతోంది. కాని 'తప్పని సరి' అంటుంది. కనీసం అప్పుల బడ్జెట్‌ను తరుగు బడ్జెట్‌గా నైనా చెయ్యాలని తంటాలు పడుతోంది.

శ్రీమతి యాత్ర ప్రకారం దేశానికి ఆర్థిక పరిపుష్టి సమకూర్చేది జనం అయితే, యింట్లో భర్త కదా ప్రజలకి కష్టంగా వుంటే ప్రభుత్వాన్ని దించుకోగలరు కాని భార్యని దించలేం గదా.. అందుకని -

తొలి రోజుల్లో రోజుకు రూపాయి టిఫిన్ ఖర్చులకు యిచ్చేది. తర్వాత అదిమానేసి ఫలహారంపట్టు కెళ్ళమన్నది మరి తర్వాత అన్నమే టిఫిన్‌లో పెట్టుకుపోయి అందరికీ కనిపించకుండా తింటున్నాను'

ఏదో పత్రికలో 'బోకున కొంటే చౌక' అని చదివి మార్కెట్టుకెళ్ళి బస్తా వంకాయలు చౌకగా కొనుక్కొచ్చేసింది. అవి పుచ్చవి అయినందుకు తన తెలివితక్కువతనంటే అమ్మినవాడి మోసాన్ని విమర్శిస్తూ దేశానికి ఒక వ్యాసం వ్రాసింది. పుచ్చువంకాయలు ఏడ్లకు పెట్టారని విని, ఇరుగు పొరుగు వాళ్ళ ఎవ రెవరికి గొడ్లు వున్నాయో వివరాలు కనుక్కొన్నాను నేను ..

ఇంకా పాలవాళ్ళ బాధ తప్పించుకోటానికి . గేదెను కొనటం దాన్ని కట్టెయ్యటానికి, గడ్డి వాముకి సరిపడే స్థలం లేక అద్దెకి తీసుకోవటం మరీ పెద్దది దొరికితే కోళ్ళపెంపకం, వంటింటికి పనికివచ్చే కూరలతోట వెయ్యటం ఒక కుట్టు మిషన్ కొని గుడ్డలు స్వయంగా తయారు చేసుకోటం, గుడ్డలు వుతికే మిషన్ తెప్పించి లాండ్రీ వాళ్ళ ఖర్చులు తప్పించటం ..

యిలా-యిలా పొదుపు ఉద్యమానికి చాలా ప్లాన్లు వున్నాయి

ప్రస్తుతం వీటికి డబ్బు చేకూర్చటానికి శ్రీమతి లాటరీటిక్కెట్లు తె కొంటోంది. ఇంకా లాటరీలు ప్రారంభించని రాష్ట్ర ప్రభుత్వాలని విమర్శిస్తూ ఒక వ్యాసం తయారు చేస్తోంది.

మరో మాట శ్రీమతికి మద్రాస్ బెంగుళూరు పూటీ కొంత్తై పల్లెరాల్లో గుర్రపుపందాలు జరుగుతాయని తకోపాటు తప్పితే లక్షలు కురుస్తాయనీ తెలియదు. దయచేసి ఎవరు అది చెప్పకండి. ముఖ్యంగా వారపత్రికల్లో వ్రాయకండి

ఏదిఏమైనా భార్యాభర్తలం ఒకరినొకరికి ఒకరం సహాయం చేసుకుంటేనే సంసారం స్వర్గం ..ప్రతి క్షణంలా ప్రతిదానికీ పనిగట్టుకుని విమర్శిస్తూ కూచో కూడదు ముఖ్యంగా భర్తలం అది గమనించాలి భర్త అంటేనే భరించువాడు గదా! అది రూ-వాం ఏం ఏం....

# ఇదీ భారతం

21 సంవత్సరాల తర్వాతకూడా వివిధ రాష్ట్రాలలో హరిజనులు అమానుషమైన దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నారని . కమిటీ రిపోర్టు.

* * *

వెనుకబడిన జాతుల సంక్షేమానికి 310 కోట్లదాకా నిధులు కేటాయించారని . మరో రిపోర్టు .

* * *

బీహార్ ఎలక్ట్రిసిటీ బోర్డుకు 183 లక్షలు నష్టం వచ్చింది. కారణం ఏమిటంటే పని ఆలస్యంకావటం కాంట్రాక్టర్లకు అనుకున్న వ్వటికంటే అదనపు సహాయాలు చేస్తుండటం.

* * *

1967 జనరల్ ఎన్నికల అనంతరం ప్రతిరోజూ సగటున ఒక రాష్ట్ర శాసన సభ్యుడికి పైగా పార్టీ ఫిరాయించాడు. మొదట 16 మాసాల్లో సగటున మాసానికొక రాష్ట్ర ప్రభుత్వం కూలిపోయింది. 550 మంది శాసనసభ్యులు మొత్తం వెయ్యి దఫాలు పార్టీ ఫిరాయించారు. వీరిలో కొందరు ఐదుసార్లకు పైగా పార్టీ ఫిరాయించారు. ఒక శాసనసభ్యుడు ఐదురోజుల మంత్రిపదవికోసం ఐదుసార్లు పార్టీ ఫిరాయించాడు ఈ ఫిరాయింపుదార్లలో మొత్తం 115 మందికి మంత్రి పదవుల బహుమానాలు లభించింది.

* * *

రు 250 లు ఖరీదుచేసే ట్రాన్సిస్టర్ రేడియోను గుజరాత్‌లోని ఒక ఆదివాసి రు 2500 లకు కొన్నాడు. కారణం అతనికి పది రూపాయల నోటుకూ వందరూపాయల నోటుకూ తేడా తెలియక పోవడమే. అది తెలుసుకొని తిరా కొట్టు ఆసామి నడిగితే తనకేమీ తెలియదని ఇంకా ఎక్కువమాట్లాడితే జైలుకు పోవలసివస్తుందనీ ఆదివాసిని బెదిరించాడు.